జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం | 25 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 7

# హాస్టళ్ల నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ బ్యూరో, ప్రజాజ్యోతి*



హాస్టళ్ల నిర్వహణలో అధికారులు, సూపరింటెండెంట్లు, వార్డెన్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హెచ్చరించారు. గురువారం కరీంనగర్ లోని బాలసదనం, సఖిసదన్, శిశుగృహ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ వసతిగృహాల్లోని పలు

మిగతా 2లో...





# హోటల్స్ లో మున్సిపల్ అధికారులు తనిఖీలు

- వ్యాపార యజమానులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి
- కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి

2 లో..



# అసౌకర్యాల నడుమ కార్మికుల తిప్పలు



*రామగిరి, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి*

అసౌకర్యాల నడుమ ఏఎల్పి కార్మికులు నానా తిప్పలు పడుతున్నారు. ఆసియాలోనే అతిపెద్ద లాంగ్వాజ్ ప్రాజెక్ట్ అయినా ఏఎల్పిలో కార్మికులకు కనీస సదుపాయాలను కూడా యాజమాన్యం అందించలేకపోతుంది. కనీస సౌకర్యాలైన లాకర్లను సమాకుర్చలేకాపోతోంది. ఏఎల్పి లో సుమారుగా 1860 సింగరేణి కార్మికులు పనిచేస్తుంటే, ప్రస్తుతం 1100 లాకర్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అంతేకాకుండా ఇందులోంచి మళ్ళీ సుమారు 300 దాకా, కాంట్రాక్ట్ కార్మికులు ఉపయోగిస్తున్నారు. సింగరేణి కార్మికులకు లాకర్లు అందుబాటులో లేక చెట్ల కింద, బైక్ షెడ్లలో, కార్లలో బట్టలు మార్చుకుంటూ, తమ పని సామాగ్రిని భద్రపరుచుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఏఎల్పి హెచ్ఎంఎస్ బ్రాంచ్ కమిటీ ఏఎల్పిలో సౌకర్యాలను మెరుగు పరచాలి. పరిమితంగా ఉన్న లాకార్లతో, సింగరేణి కార్మికుల సామాగ్రి భద్రపరచుకునేందుకు వీలు లేక పని సామాగ్రి, మొబైల్ ఫోన్లు పోగొట్టుకుంటున్నారు. వెంటనే అధికారులు స్పందించి నూతన లాకర్లును ఏర్పాటు చేసి, కార్మికుల ఇబ్బందులను పరిష్కరించాలి.



# ఐకేపి సెంటర్లలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలి..

- గన్ని బ్యాగులను, టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలి
- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

*జగిత్యాల, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి*

ఐకేపీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వివరాలు పక్కాగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రోజున జగిత్యాల రూరల్ మండలంలోని పోరండ్ల గ్రామం, గుల్లపేట గ్రామంలో ఐకేపీ ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా త్రాగునీటి వసతి కల్పించాలని సూచించారు. ఆధార్ పట్టా పాస్ బుక్ వంటి వివరాలను కేంద్రంలో పెట్టాలని సూచించారు. అనంతరం ఆరబోసిన ధాన్యం యొక్క తేమ శాతాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో సరిపడా ప్యాడి క్లీనింగ్ మెషిన్స్ అందుబాటులో ఉంచాలని, గన్ని బ్యాగులు, టార్పలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని, వర్షాకాలం అయినందున వర్షం పడే అవకాశం ఉన్నందున ఐకేపీ సెంటర్లలో ధాన్యం తడవకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ఆరబెట్టిన వరి ధాన్యాన్ని క్లీనింగ్ చేసి కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్యాడి క్లినర్ మిషన్ పని తీరును కలెక్టర్ పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో, ఆర్డిఓ, శ్రీనివాస్, అడిషనల్ DRDA మధన్ మోహన్, DSO DM, ఎమ్మార్వో, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టళ్ల నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి... )

రికార్డులను పరిశీలించారు. పిల్లలు, శిశువులు, వర్కింగ్ ఉమెన్స్ వివరాలను అడిగితెలుసుకున్నారు. హాస్టల్ లో పిల్లల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను, వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతిగృహంలో ఉండేవారి అన్ని వివరాలను రికార్డు చేయాలని అన్నారు. ప్రతి రికార్డును పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వసతిగృహాల సూపరింటెండెంట్లు, వార్డెన్లు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శిశుగృహాలోని శిశువుల కోసం అవసరమైన అన్ని సౌకర్యాలూ కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. బాలసదనం పాతభవనం స్థానంలో నూతన భవన నిర్మాణానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. హాస్టళ్లల్లో విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బయట ఆహారం హాస్టల్లోకి రానివ్వొద్దన్నారు. విద్యార్థులను కూడా బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. హాస్టళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సురక్షితమైన నీటినే తాగునీటిగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి

### స్పందన బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### సీఐ ని సన్మానించిన స్పందన బ్లడ్ బ్యాంక్ టీమ్





**జమ్మికుంట, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి**

రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి అనే నినాదంతో ఎంతోమంది కి ఆపదసమయంలో రక్తాన్ని అందిస్తూ తమ వంతు సేవను అందిస్తున్న స్పందన బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో గురువారం జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్పందన బ్లడ్ బ్యాంక్ చీఫ్ చింతల రాజిరెడ్డి మాట్లాడుతూ, జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి నేతృత్వంలో స్పందన బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రక్తదానం చేయడం వల్ల మనకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆపద సమయంలో ఎంతోమందికి సమయానికి రక్తం అందక మృత్యువాత పడ్డ సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తే మంచిదని ఆయన సూచించారు. రక్తదానం చేయడం వలన శరీరంలో రక్తం రీప్రెష్ అవుతుందని కావున రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన సూచించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన సీఐ వరగంటి రవి కి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో వీరు ఏ కార్యక్రమం నిర్వహించిన స్పందన బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సేవలు అందించడానికి మేము సిద్ధంగా ఉన్నామని రాజిరెడ్డి తెలిపారు. అనంతరం పట్టణ సిఐ వరగంటి రవిని వారు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్పందన బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రోహిత్ గెల్లు రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు...

# హోటల్స్ లో మున్సిపల్ అధికారులు తనిఖీలు

**కోరుట్ల, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలో మున్సిపల్ కమిషనర్ బీ.తిరుపతి ఆదేశాల మేరకు పట్టణంలోని పలు హోటల్స్ లలో . అధికారులు తనిఖీలు చేశారు. టిఫిన్ సెంటర్ లలో, బిర్యానీ హోటల్లు, స్వీట్ హౌస్ అండ్ బేకరీ లలో, ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారందరూ వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకుని వాళ్లు వినియోగించు నూనె,పాత్రలు పరిశుభ్రరంగా లేనందున వాటిని పరిశీలించి జరిమానాలు విధించారనీ మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అందరికీ బట్ట సంచుల వాడాలనితెలిపారు.మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించాలని టిఫిన్ సెంటర్ బిర్యాని సెంటర్ స్వీట్ హౌస్ అండ్ బేకరీ లు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు వాటిని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్,జగదీశ్వర్,జవాన్లు చిట్యాల రమేష్ ,చిట్యాల రాజ్ కుమార్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం, డంపింగ్ యార్డుల పరిశీలన

### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**జగిత్యాల, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి**

గురువారం రోజున జగిత్యాల రూరల్ పోరండ్ల గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం, కంపోస్ట్ డంపింగ్ యార్డులను ఆర్డీఓ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనంలో పిచ్చి మొక్కలను తొలగించి, పండ్లు, పూల మొక్కలను పెంచాలని సూచించారు. వైకుంఠ ధామం పరిశీలించి ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, నీటి సదుపాయం కల్పించాలని, టాయిలెట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి శానిటేషన్ చేయించాలని గ్రామ సెక్రటరిని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ లో ట్రాక్టర్ ద్వారా తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా ప్రతి ఇంటి నుండి సేకరించడం జరుగుతున్నదని తెలిపారు. పొడి చెత్తను సెగ్రిగేషన్ షెడ్డు ద్వారా క్రాప్ డీలర్లకు అమ్మాలని సూచించారు. పొడి చెత్త అనేది ప్లాస్టిక్, గాజు ఇతర భూమిలో కలవని చెత్త అని పేర్కొన్నారు. తడి చెత్త అనేది కూరగాయల వేస్ట్ అని దానితో కంపోస్టు గాని, వర్మీ కంపోస్టు గాని తయారు చేయించాలని తెలిపారు. డంపింగ్ యార్డును ఎప్పటికప్పుడు శానిటేషన్ చేపించాలని అధికారులని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ శ్రీనివాస్, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రాణం నిలబెట్టిన సామాజికవేత్త సబ్బని వెంకట్ కృషి

### విద్యార్థిని చికిత్స కోసం రూ. 2.5 లక్షలు మంజూరు





**హుజురాబాద్, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి:**

ప్రముఖ సామాజికవేత్త, జెన్ ప్యాక్ట్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్.. నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన ఏ మానస అనారోగ్యంతో బాధపడుతుండగా విషయాన్ని తెలుసుకున్న సబ్బని వెంకట్..ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆమె చికిత్స నిమిత్తం రూ. 2.50 లక్షలు మంజూరు చేయించారు. మానస తండ్రి గతంలోనే మృతి చెందారు. అత్యంత నిరుపేద అయిన మానస బాసర ట్రిపుల్ ఐటీలో నాలుగో సంవత్సరం చదువుతోంది. గత కొద్ది కాలంగా బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతోంది. దిక్కుతోచని స్థితిలో ఉన్న మానస కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న వెంకట్.. వెంటనే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎల్ఓసి మంజూరు అయ్యేందుకు కృషి చేశారు. ప్రస్తుతం మానస హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతోంది. మానస చికిత్స కోసం ఎల్ఓసి మంజూరు చేయించి, తన అనుచరుల ద్వారా మానసకు అందించారు. సబ్బని వెంకట్ ను పలువురు అభినందిస్తున్నారు. అలాగే మానస అనారోగ్యం నుండి త్వరలోనే కోరుకోవాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో శేఖర్ రావు కే ట్రస్మా మద్దతు

**జమ్మికుంట, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి:**

కరీంనగర్, మెదక్, అదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల నియోజకవర్గాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ట్రస్మా రాష్ట్ర సలహాదారు యాదగిరి శేఖర్ రావుకు ప్రభుత్వ మోదిత పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) తమ సంపూర్ణ మద్దతు ఆయనకే ప్రకటిస్తున్నట్లు ట్రస్మా నాయకులు ప్రకటించారు. గురువారం జమ్మికుంట పట్టణంలో వివిధ పాఠశాలల్లో, కళాశాలలో ఆయన పట్టభద్రుల ఓటర్ల నమోదు పై పట్టభద్రులకు ప్రైవేటు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జమ్మికుంట కాకతీయ ఉన్నత పాఠశాలలో ట్రస్మా నాయకులు యాదగిరి శేఖర్ రావుకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలన్నీ యాదగిరి శేఖర్ రావుకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. 22 సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రభుత్వ మోదిత పాఠశాలల సమస్యల పై శేఖర్ రావు అనేక సందర్భాల్లో పోరాటం చేశాడని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలు ప్రజలను దోపిడీ చేస్తుంటే ఉపాధి కోసం పెట్టుకున్న బడ్జెట్ పాఠశాలల పరిరక్షణ కోసం శేఖర్ రావు అలుపెరుగని పోరాటం చేశాడని అన్నారు. 2002 నుంచి 2024 వరకు ట్రస్మా ఖమ్మంలో ఏర్పాటైన కాలం నుండి నేటి వరకు ప్రైవేటు పాఠశాలల అనేక సమస్యలను ఆయన పరిష్కరించాడని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ప్రభుత్వం ద్వారా శిక్షణ ఇప్పించేందుకు కృషి చేశాడని. అంతే కాకుండా కరోనా సమయంలో ప్రైవేటు ఉపాధ్యాయులకు రెండు వేల రూపాయలతో పాటు 25 కిలోల సన్న బియ్యాన్ని ప్రభుత్వం ద్వారా ఇప్పించిన ఘనత ఆయనదేనని



అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ పాఠశాలలకు సమస్య వచ్చిన తనది అనుకుంటూ ముందుండే శేఖర్ రావుకు తప్ప ట్రస్మా పాఠశాలలో వేరే వ్యక్తులకు మద్దతు ఇవ్వడం జరగదని వారు స్పష్టం చేశారు. కొంత మంది వ్యక్తులు తమ అవసరాల కోసం మా పాఠశాలల వద్దకు వచ్చి మభ్యపెడుతన్నారని వారికి మాకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ట్రస్మ పాఠశాలలు కేవలం పట్టభద్రులు ఎమ్మెల్సీ శేఖర్ రావుకు మాత్రమే మద్దతు ఇస్తున్నాయని అన్నారు. ఇంత కాలం ఎవరి కోసమో పని చేశాము కానీ.. ఇప్పుడు మా బాగోగులు చూస్తున్న వ్యక్తి కోసం మేము స్వచ్ఛందంగా ముందుకు వచ్చామని, మా పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు సైతం ఆయనకే మద్దతు ప్రకటించారని అన్నారు. అందుకే ట్రస్మా పాఠశాలల ముందు బహిరంగంగా శేఖర్ రావుకు మద్దతు ప్రకటిస్తూ ఫ్లెక్సీలు కట్టామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు సంపత్ రావు, సుధాకర్ రావు, ప్రతాప్ రెడ్డి, కృష్ణారెడ్డి, కోమల్ రెడ్డి, వి వెంకటేశ్వర్లు, బి రాజ్ కుమార్, కోటేశ్వర్ యాదవ్, ఎం ప్రసాద్, పి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం అందించరూ...

## అచేతన స్థితిలో ఇంటి పెద్ద.. దీనస్థితిలో కుటుంబం

హుజురాబాద్, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి

అసలే రెక్కాడితే డొక్కాడని కుటుంబం అతనిది. ఆ కుటుంబానికి పెద్దదిక్కు అయిన వ్యక్తి ఒక్కసారిగా అచేతన స్థితిలో పడి ఉండడంతో కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోయి ఏమి చేయాలో పాలు పోవడం లేదు. హుజురాబాద్ మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన కొలిపాక సమ్మయ్య కుటుంబము దాతల సహాయం కోసం ఎదురుచూస్తుంది. వివరాలలోకి వెళ్తే...

పెద్దపాపయ్యపల్లె గ్రామానికి చెందిన కొలిపాక సమ్మయ్య శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో నివసిస్తున్నాడు. ఇతనికి ఇద్దరు కుమారులు ప్రశాంత్, అజయ్. సమ్మయ్య మొలంగూరు గ్రామంలోని ఒక ప్రైవేట్ సీడ్ కంపెనీలో గుమస్తాగా పనిచేస్తున్నాడు. రోజు వలె పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చిన క్రమంలో అనుకోకుండా ఉదయం తన భార్య లేపే క్రమంలో స్పందన లేకపోయేసరికి హుటాహుటిన హన్మకొండలోని ఎన్ఎస్ఆర్ ఆసుపత్రికి తీసుకువెళ్లిన క్రమంలో డాక్టర్లు పరీక్షించి తనకి మెదడులో రక్తం గడ్డ కట్టిందని.. ఆపరేషన్ కి చాలా డబ్బులు అవసరం అవుతాయని చెప్పారు. ఈ క్రమంలో దాదాపు ఇప్పటికీ అక్షరాల తొమ్మిది లక్షలు ఖర్చు అయ్యాయని, ఇంకా మా దగ్గర స్తోమత లేక దాతల కోసం ఎదురుచూస్తున్నామని, దయతలచి మా నాన్నని బ్రతికించగలరని చేతులు జోడించి వేడుకుంటున్నామని అతని కుమారులు, భార్య వేడుకుంటున్నారు. ఎవరైనా పెద్ద మనసుతో దాతలు ఫోన్ పే ద్వారాగాని, గూగుల్ పే ద్వారా గాని ఈ క్రింది నెంబర్లకు డబ్బులు పంపగలరని వేడుకున్నారు. కొలిపాక సమ్మయ్య 9866563952, కొలిపాక ప్రశాంత్ 9704550975, కొలిపాక అజయ్ 9000146828 కి డబ్బులు పంపి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.






# పార్టీలో పని చేసే వారికి గుర్తింపు

## గ్రంథాలయ ఛైర్మన్ అన్నయ్య గౌడ్



సుల్తానాబాద్, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి

కాంగ్రెస్ పార్టీ కోసం అంకిత భావంతో పని చేసే వారికి ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుందని జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. పెద్దపెల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా నియమించబడ్డ అన్నయ్య గౌడ్ పెద్దపల్లి కాంగ్రెస్ నాయకులు గురువారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అన్నయ్య నియమాకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో కూడా ఇలా కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సముచిత న్యాయం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి సునీల్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు గంగుల సంతోష్, గౌడ సంఘం నాయకులు పదాల సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం





**– ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుంది...**

**– కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి జువ్వాడి నర్సింగరావు**

కోరుట్ల, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి

అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్యతరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు గురువారం కోరుట్ల పట్టణంలోని జీఎస్ గార్డెన్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి 28 లక్షల 4 వేల రూపాయల విలువగల 72 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చయిన వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు, తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి, మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్ప నర్సయ్య, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, వార్డు కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, జిందం లక్ష్మీనారాయణ, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, పుప్పాల ప్రభాకర్, ఆడెపు మధు, సంఘ లింగం, మ్యాకల నర్సయ్య, ఎంభేరి సత్యనారాయణ, చిటిమేల్లి రంజిత్ గుప్తా, రిజ్వాన్ పాషా, ఏ ఆర్ అక్బర్, సోగ్రాభి, చిలువేరి విజయ్, తెడ్డు విజయ్, రూపాలత అశోక్, శ్రీరాముల అమరేందర్, కండ్లె నరేష్, జగనాథ్ లక్ష్మణ్, వాసిద్, ఆయుబ్, నర్సయ్య, కరుణాకర్ రావు, నరేష్, నియోజకవర్గ మండల కాంగ్రెస్ పార్టీ పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# అనంతరం బ్రిడ్జ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

## ఎంపీ అరవింద్ ప్రత్యేక చొరవ చూపాలి

## కాంటెస్టెడ్ ఎమ్మెల్యే దూడ మహిపాల్




జగిత్యాల, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి

జగిత్యాల మండల పరిధిలోని అనంతరం బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేయాలని గురువారం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే దూడ మహిపాల్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాల నుండి ధర్మపురి వరకు నేషనల్ హైవే ప్రధాన రహదారిగా కావడం త్వరగా ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాల సమయంలో ఈ రోడ్డు వరదతో బ్రిడ్జి మొత్తం మునిగిపోవడం జరుగుతుందన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు తార్కాలిక మరమ్మతులు చేపడుతున్నారు. ఈ బ్రిడ్జి విషయమై గతంలో ఎంపీ అరవింద్ కి లేఖ రాశాను అన్నారు. రోడ్డు పనులు జరుగుతున్నప్పటికీ తార్కాలిక రోడ్డు చిన్నగా ఉండడంతో పక్కన లైట్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నానన్నారు. తార్కాలికంగా అక్కడ లైట్లు ఏర్పాటు చేసి పనులు త్వరగా పూర్తిచేయాలని దూడ మహిపాల్ కోరారు.

# రోగనిరోధక, జ్ఞాపక శక్తి పెంపొందించే ఆయుర్వేద ఔషధ పంపిణీ

సుల్తానాబాద్, అక్టోబర్ 24, ప్రజా జ్యోతి: శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో స్వర్ణామృతప్రాసన ఆయుర్వేద ఔషధం పంపిణి కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. స్థానిక శ్రీ వేణు గోపాల స్వామి వారి ఆలయం ఆవరణంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో వికాస్ తరపున సుల్తానాబాద్ శాఖ చీఫ్ కన్వీనర్ సాదుల సుగుణాకర్ స్వర్ణ అమృత మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు చిన్న పిల్లలకు జీరో నుండి 16 సంవత్సరాల లోపు వారికి ఈ స్వర్ణమృత ఔషధ గుళికలను పంపించేశారు. ఇట్టి మందు వినియోగించుకున్న వారికి జ్ఞాపకశక్తి, రోగ నిరోధక శక్తి, మేధాశక్తి మరియు మాటలు రాని పిల్లలకు మాటలు వచ్చుటకు తోడ్పడునని అన్నారు.. ఇట్టి స్వర్ణామృత మందు చిన్న జీయర్ స్వామి వారి భవ ఆయుర్వేదిక్ యునివర్సిటీ ఆసుపత్రి నందు తయారు చేయబడినదని వివారించారు. ప్రతినెల పుష్యమి నక్షత్రం ఉన్న రోజున ఈ ఔషధ గుళికలను రెండు తెలుగు రాష్ట్రాలలో పంపిణీ చేయడం జరుగుతుందని, కావున భగవత్ బంధువులందరూ ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకొనగలరని కోరనైనది. వివరాలకు సాదుల సుగుణాకర్ 9849893720 సంప్రదించాలి అన్నారు. ఈ కార్యక్రమాల్లో కో ఆర్డినేటర్ లు గొట్టం రమేష్, పొదిల్ల రమేష్, ఎస్ ఎన్ సి వనజ, సునిత తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యను పరిష్కరించాలి

### టి.పి.సి.సి. అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు విజ్ఞప్తి చేసిన హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సభ్యులు



**హుజురాబాద్, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి**

హుజురాబాద్ జర్నలిస్టులకు గత ప్రభుత్వం అందించిన నివేషణ స్థలాల సమస్యను పరిష్కరించాలని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాదులోని గాంధీభవన్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని సత్కరించారు. అనంతరం హుజురాబాద్ జర్నలిస్టులకు ఇచ్చిన నివేషణ స్థలాలకు సంబంధించి ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కో – కన్వీనర్లు కాయిత రాములు, నిమ్మటూరు సాయికృష్ణలు మాట్లాడుతూ, గత 20 ఏళ్లుగా హుజురాబాద్ లో పాత్రికేయులుగా కొనసాగుతున్న తమకు గత ప్రభుత్వం హుజురాబాద్ లోని కేసీ క్యాంపులో నివేశన స్థలాల ను అందజేసిందన్నారు. దీనికి సంబంధించి నెలకొన్న కోర్టు సమస్యను ఈఎన్సి సర్టిఫికెట్ అందించేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కరించాలని టిపిసిసి అధ్యక్షున్ని కోరినట్టు తెలిపారు. జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారికి విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. దీని పై టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించి కరీంనగర్ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ప్రెస్ క్లబ్ అడక్ కమిటీ సభ్యులు పోతరాజు సంపత్, సభ్యులు తాటిపాముల దేవేందర్ లు పాల్గొన్నారు.

# పిల్లలకు స్వర్ణమృత ప్రాశన ఔషధ వితరణ

### శ్రీ శ్రీ గురూజీ ఉమేష్ స్వామి చేతుల మీదుగా ప్రారంభం





**చిగురుమామిడి, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి శ్రీస్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి పీఠం ఆధ్వర్యంలో వికాస తరంగిణి సౌజన్యంతో చిన్నపిల్లల నుండి 16 సంవత్సరాల పిల్లలకు స్వర్ణమృత ప్రాశన ఔషధ వితరణ కార్యక్రమంను నిర్వహించారు. కార్యక్రమాన్ని శ్రీ శ్రీ గురూజీ ఉమేష్ స్వామి చేతులమీదుగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మందు వినియోగించుకున్న వారికి జ్ఞాపకశక్తి, రోగనిరోధక శక్తి, మేధాశక్తి, మాటలు రాని పిల్లలకు మాటలు వచ్చేందుకు తోడ్పడుతుందని వారు పేర్కొన్నారు. ఈ మందు జి ఆర్ ఆయుర్వేదిక్ యూనివర్సిటీ ఆసుపత్రి నందు తయారు చేస్తు పంపించేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో తెరాల అమర్, సురేష్, బొల్లబత్తిని సంతోష్, ప్రవీణ్ కుమార్, పాల్గొన్నారు.

# ఆదమరిచావా.. అంతే సంగతులు..!

**ప్రమాదకరంగా రోడ్డుకు అనుకోని ఉన్న బావి**

**వాహనదారులకు ప్రాణసంకటంగా మారేనా?**






**కొడిమ్యాల, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి**

ఏ మాత్రం ఆదమరచిన, అదుపుతప్పి డ్రైవింగ్ చేసిన బావిలో పడిపోవడం ఖాయమనే సంకేతాలు కళ్ళముందే కనబడుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామ శివారులో కొండగట్టుకు వెళ్లే రహదారికి అనుకోని ఉన్న వ్యవసాయ బావి గత కొద్ది రోజులుగా కురిసిన వర్షాలకు రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. దూరప్రాంతాల నుండి దర్శనానికి వచ్చే భక్తులు ఏ మాత్రం ఆదమరచి డ్రైవింగ్ చేసిన బావిలో పడే ప్రమాదం ఉంది. గతంలో కూడా కొండగట్టుకు వెళ్తున్న కారు బావిలో పడినట్లు స్థానికులు చెబుతున్నారు. అయినప్పటికీ అధికారులు పూర్తిస్థాయిలో రక్షణ చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు తక్షణమే రక్షణ చర్యలు చేపట్టి సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# యువత కోసం స్వచ్ఛంధంగా కోచింగ్ సెంటర్లు





**చట్ట సభలో నిరుద్యోగుల గొంతుక నవుతా..**

**ప్రతి ఒక్కరు నవంబరు 6 లోపు తమ ఓటు నమోదు చేసుకోవాలి**

**సిద్దిపేట లో ఉచిత ఓటరు నమోదు కార్యాలయాన్ని ప్రారంభించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ బ్యూరో, ప్రజాజ్యోతి**

రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై మండలిలో గళమెత్తుతానని పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం సిద్ధిపేట జిల్లా కేంద్రంలో ఉచిత ఓటరు నమోదు కార్యాలయం ను ప్రారంభించారు. అనంతరం పలువురు పట్టభద్రులను కలసి రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.. 2021 నాటికి లేదా అంతకు ముందు పట్టభద్రులై ఉన్నవారు. వచ్చే నెల నవంబర్ 6 వరకు పట్టభద్రులు ఓటరుగా ఎన్రోల్ చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు సులభతరం చేసేందుకు ఇప్పటికే మిస్డ్ కాల్ క్యాంపియన్ ప్రారంభించినట్టు వెల్లడించారు.. ప్రతి నియోజకవర్గ పరిధిలో తమ ప్రతినిధులు కేంద్రాలు ఏర్పాటు చేసి అందుబాటులో ఉంటారని, ఓటర్ గా ఎన్రోల్ చేసుకోవాలనుకునే వారు అప్లికేషన్ తో పాటు వారి ఆధార్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, డిగ్రీ సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు తమ ప్రతినిధులకు అందజేస్తే వారే ఆన్లైన్ లో ఎన్రోల్ చేసి, సర్టిఫికెట్లు సబ్మిట్ చేస్తారని నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టభద్రులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో లక్షలాదిమంది పట్టభద్రులు ఉన్నప్పటికీ గత ఎన్నికల్లో వరకు 1.97 లక్షల మంది మాత్రమే ఓటర్లుగా తమ పేరును నమోదు చేయించుకున్నారని అన్నారు. గత ఎన్నికల్లో 1.07 లక్షల మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. అదే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదై, మెజారిటీ సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకుంటారని అన్నారు. గతంలో గెలిచిన ఎమ్మెల్సీలు రాజకీయాలకే సమయం కేటాయించారు తప్ప నిరుద్యోగులు గురించి పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు అండగా నిలిచి ప్రభుత్వానికి, పట్టభద్రులకు వారధిగా నిలిచి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు..

# ఫీజురీయంబర్స్ మెంట్ వెంటనే చెల్లించాలి

### బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కంది శ్రీనివాస్

**చిగురుమామిడి, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి**



పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ ను వెంటనే విద్యార్థులకు చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కంది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని అన్నారు. పెండింగ్లో ఉన్నరూ. 3వేల కోట్ల ఫీజు రీయంబర్స్మెంట్ను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. తక్షణమే విద్యార్థులకు న్యాయం చేయక పోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేదొకటి చేసేది ఒకటని శ్రీనివాస్ విమర్శించారు. ఈ సమావేశంలో తాళ్లపల్లి రవీందర్ గౌడ్, చంద్రయ్య, రాజయ్య తదితరులు ఉన్నారు.

## పట్టభద్రులారా ఆదరించి గెలిపించండి..

# చిత్తశుద్ధితో పెద్దన్నలా సేవా చేస్తా...

**న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకొస్తా..**

**ఉద్యోగ నిరుద్యోగ సమస్యల పై మండలిలో గళం విప్పుతా.**

**నవంబరు 06 ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలి**

**ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**




కరీంనగర్ బ్యూరో, ప్రజాజ్యోతి

రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను ఆదరించి భారీ మెజారిటీతో గెలిపిస్తే నిరుద్యోగ పట్ట భద్రుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పెద్దన్నలా పని చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాల, జూనియర్ ,డిగ్రీ కళాశాలలతో పాటు, బార్ అసోసియేషన్ సమావేశమయ్యారు.రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు ప్రకటించాలని కోరారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి రక్షణ కోసం అడ్వకేట్ ప్రొటెక్ట్ యాక్ట్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని,న్యాయవాద వృత్తిలోకి విచ్చేసిన యువ న్యాయవాదులకు 5 వేలు గౌరవేతన కోసం కృషి చేస్థానని వెల్లడించారు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తాను 34 సంవత్సరాలుగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందించడం తో పాటు చాలా మంది విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందించడం జరిగిందని అన్నారు. విద్యారంగ సమస్యలపై తనకు పూర్తి స్థాయిలో అవగాహన ఉందని ఉద్యోగులు నిరుద్యోగులు పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు అవకాశం కల్పిస్తే ఉద్యోగ–నిరుద్యోగుల పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు.. ప్రజాసేవ చేయడానికి తను మంచి ఆలోచన తో రాజకీయాల్లోకి వస్తున్నట్టు వెల్లడించారు.తనకు ఒకసారి అవకాశం కల్పించి ఆధారిస్తే విద్యారంగ సమస్యలపై మండలిలో గలమేత్తుతనని పునరుద్ఘాటించారు. పట్టభద్రుల ఓట్లతో గెలిచిన రాజకీయ నాయకులు వారి సమస్యలు గాలికి వదిలేసారని వారిని పట్టించుకోవడంలేదని.ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉందని నిరుద్యోగులంతా నిరాశ నిస్పృహలతో ఇబ్బందులు వేరుకుంటున్నారని.. డిగ్రీలు,పీజీలు ,బీఈడీలు పీహెచ్డీలు చేసిన ఉద్యోగాలు రావడంలేదని 1998 డిఎస్సి వాళ్ళు కూడా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని వారి కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేయిస్తానని అ న్నారు. తాను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న టీచర్లకు హెల్త్ కార్డుల మంజూరు కోసం కృషిచేస్తానని అన్నారు.ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యాలకు ఫీజు రియంబర్స్మెంటు బకాయిలు విద్యార్థులకు స్కాలర్షిప్ లు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.విద్యాశాఖలో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎంఈఓ, డిప్యూటీ డిఈఓ లు ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు.మాడల్ స్కూల్, గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు గెస్ట్ ,పార్ట్ టైం లెక్చరర్లకు 010 జీఓ ప్రకారం వేతనాలు అందుచే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు. విద్యారంగంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని యూనివర్సిటీలో ఇంకా బ్లాక్ బోర్డుల పైనే పాఠాలు చెబుతున్నారని ప్రతి ఒక్క ప్రొఫెసర్ కు ఒక ల్యాప్ టాప్ అవసరం ఉందని అన్నారు. గత ఎన్నికల్లో 1లక్ష ,97 వేల ఓట్లకు కేవలం 1లక్ష 7వేల మంది మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. ఓటరు నమోదు పై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు వెల్లడించారు ఈసారి 6 లక్షల ఓటరు నమోదు టార్గెట్ గా పనిచేస్తున్నామని అన్నారు...ప్రతి ఒక పట్టభద్రుడు నవంబర్ 06 లోపు తమ ఓటును నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.



## న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు పోస్ట్ కార్డు ఉద్యమం



హుజురాబాద్, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి

కేంద్ర పోస్టల్ జే సి ఏ తీసుకున్న నిర్ణయం ప్రకారము దేశవ్యాప్తంగా మూడు రోజులపాటు జరగనున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా హుజురాబాద్ ప్రధాన కార్యాలయంలో అఖిలభారత తపాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ్ క్యాంపెయిన్ నిర్వహించారు.. ఈ సందర్భంగా పోస్టల్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్న రాంచీ హైకోర్టు ఇచ్చినటువంటి తీర్పును అమలు చేసి పూర్వపు స్థితిని అఖిలభారత తపాల ఉద్యోగుల సంఘం గ్రూప్ సి మరియు సమాఖ్యకు గుర్తింపు తో పాటు అన్ని సౌకర్యాలను కల్పించాలని, ఇటీవల ప్రకటించిన యూనిఫైడ్ పెన్షన్ సిస్టం మరియు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని యధావిధిగా కొనసాగించాలని ,ఎనిమిదవ వేతన కమిటీని వెంటనే ఏర్పాటు చేసి 2026 జనవరి ఒకటో తేదీ నుండి నూతన వేతనాలను కేంద్ర ఉద్యోగులకు అందించాలని ,గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న గ్రామీణ డాక్ సేవకులకు ఎనిమిది గంటల పని విధానాన్ని అమలుపరిచి రెగ్యులర్ ఉద్యోగులతో సహా సివిల్ సర్వెంట్ స్టేటస్ను కల్పించాలని పోస్టల్ ఆపరేటివ్ ఆఫీసులలో వారానికి ఐదు రోజుల పని దినాన్ని అమలుచేయాలని, చనిపోయిన పోస్టల్ ఉద్యోగుల కుటుంబాలలో వంద శాతం కారుణ్య నియామకాలు చేపట్టాలని, పోస్టల్ శాఖలో ఖాళీగా ఉన్న అన్ని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ తమ న్యాయమైన డిమాండ్లను పోస్ట్ కార్డు ద్వారా ప్రధాన మంత్రి కి ఐటీ కమ్యూనికేషన్ల శాఖ మంత్రి కి పోస్టల్ డైరెక్టర్ జనరల్, కార్యదర్శికి తెలుపుతూ తమ న్యాయమైన డిమాండ్లు సాధించేవరకు ఉద్యోగుల పోరాటం కొనసాగుతుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆలిండియా పోస్టులు ఎంప్లాయిస్ యూనియన్ గ్రూప్ సి రాష్ట్ర అధ్యక్షులు యు మహేందర్ , బ్రాంచ్ అధ్యక్షులు పి రవికుమార్ గ్రూప్ సి నాయకులు పి అమర్నాథ్ రెడ్డి సిహెచ్ గోపి కిషన్ ,సిహెచ్ ప్రవీణ్, కే సందీప్ ,ఎం శ్రీనివాస్ , గౌరవ కుమార్ వర్మ పోస్ట్మాన్ అండ్ ఎంటిఎస్ డివిజనల్ కార్యదర్శి భానోత్ తిరుపతి నాయక్, సంకటి హరీష్, గ్రామీణ డాక్ సేవకుల సంఘం నాయకులు బి సతీష్ కుమార్, ఎం స్వామి, ఏం రాజేష్ ,ఎల్ శివాజీ ,పి సాయి కిరణ్, అపూర్వ పాల్గొన్నారు..

## భూ సేకరణ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**– అదనపు కలెక్టర్ జి. వి. శ్యామ్ ప్రసాద్ లాల్**

**– పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు**

**– రామగిరి తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**



రామగిరి, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి

మండలంలోని బుధవారం పేట,రాజాపూర్ గ్రామాలలో సింగరేణి కోసం చేపట్టిన భూ సేకరణ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ రామగిరి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రామగుండం మండలం బుధవారం పేట రాజాపూర్ గ్రామాలలో భూ సేకరణ సంబంధించి ఎంజాయ్ మెంట్ సర్వే పూర్తయిందని, అవార్డుల పై రైతులు అందించే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండలంలో మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సకాలంలో వాటిని జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో తహసిల్దార్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేకుర్తిలో కబ్జాకుగురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి

**–సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి,సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు**

కరీంనగర్ బ్యూరో, ప్రజాజ్యోతి




కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని రేకుర్తి శివారులో గల 55 సర్వేనెంబర్ లో అన్యాక్రాంతంగా కబ్జాలకు గురైందని దీనిపై వెంటనే జిల్లా కలెక్టర్ గారు చొరవ తీసుకొని ప్రభుత్వ భూమి కాపాడాలని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి,సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు ఒకసంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు.కరీంనగర్ మేయర్ సునీల్ రావు తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని 55 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని అదేవిధంగా స్మశాన వాటికకు సంబంధించిన భూమిని కబ్జా చేశాడని ఆరోపణలు వస్తున్నాయని ఇది దుర్మార్గమని కబ్జాదారులు ఎంతటి వారైనా శిక్షించాలని వారు కోరారు. మేయర్ ఈ సర్వే నంబర్ లోని భూమిని కబ్జాకు పాల్పడనట్లయితే పత్రికా ముఖంగా వచ్చి ప్రజలకు వివరణ ఇవ్వాలని అన్నారు. ఈ యొక్క సర్వే నంబర్లు స్మశాన వాటిక స్నానాపు గదులు,బోరు ఇతర పనుల కోసం గత గ్రామపంచాయతీ 15 లక్షల రూపాయలను కూడా మంజూరు చేసిందని దీనిని కూడా లెక్క చేయకుండా కబ్జాలు చేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.కరీంనగర్ నియోజకవర్గంలో ఎక్కడ చూసిన ప్రభుత్వ భూములను ప్రజా ప్రతినిధులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు గత ప్రభుత్వ హాయంలో దిగమింగారని చెరువులను, కుంటలను, పరంపోగు, ఎస్ ఆర్ ఎస్ పి భూములను సైతం వదలకుండా అక్రమలకు గురి చేశారని కరీంనగర్ ఆనుకుని ఉన్న బొమ్మకల్, సీతారాంపూర్, ఆరేపల్లి,తీగల గుంటపల్లి, నగునూరు, చింతకుంట, కమాన్ పూర్, కొత్తపెల్లి, పద్మనగర్ గ్రామాలను పూర్తిగా కబ్జాలమయం చేసి దిగమింగారని ఆరోపించారు. కరీంనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా అక్రమనకు గురైన భూములను వెంటనే రెవెన్యూ అధికారులు పర్యవేక్షించి ప్రభుత్వ భూమిని కబ్జాదారులనుండి లాక్కొని పేద ప్రజలకు పంచాలని కబ్జాదారులు ఎంతటి వారైనా వదిలిపెట్టకుండా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు. లేనిపక్షంలో ప్రజలను ఐక్యం చేసి ప్రభుత్వ భూములను సిపిఐ ఆధ్వర్యంలో అక్రమించి ఇండ్లు లేని పేద ప్రజలకు పంచుతామని కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజులు హెచ్చరించారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

**– మల్లాపూర్ ఎస్సై పబ్బ కిరణ్ కుమార్**





**మల్లాపూర్, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి**

పోలీస్ అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని మల్లాపూర్ ఎస్సై పబ్బ కిరణ్ కుమార్ కొనియాడారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా మల్లాపూర్ మండల పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు పోలీస్ చట్టాలు కేసులచేదన, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ఉపయోగాలు, బాంబు స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు, మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం ఏర్పాటైన షి టిం, భరోసా సెంటర్, సైబర్ నేరాలు, పోలీస్ శాఖలో ఉపయోగిస్తున్న ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం, పోలీస్ స్టేషన్ పనితీరు, డయల్ 100 గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై పబ్బ కిరణ్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా వారి త్యాగాలను స్మరిస్తూ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించి, పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు వివరించారు. విద్యార్థులు సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంచుకోవాలని, పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, ప్రజలకు భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది, పోలీస్ స్టేషన్ పనితీరు, పోలీస్ అధికారులు, సిబ్బంది విధులు ఏ విధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుందరగిరి పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి



**చిగురుమామిడి, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు గురువారం సందర్శించారు. విద్యార్థులందరినీ యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, ఎస్ ఎ ఒన్ పరీక్ష నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులందరినీ సమావేశపరిచి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న టిఇడి ఎడ్యుకేషనల్ ప్రోగ్రాంలో భాగంగా మోడల్ స్కూల్ చిగురుమామిడి ఇంగ్లీష్ పిజిటి ద్వారా మొదట పిల్లలందర్నీ ఆంగ్లంలో వారి స్థాయిని పరిశీలించారు. తరువాత పిజిటి ఏస్ డి ఇ ర్షద్ అలీ గ లిజనింగ్, స్పీకింగ్, రీడింగ్, రైటింగ్ ఒకాబులరీ, ఎక్స్ప్రెషన్స్ ప్రాముఖ్యతను వివరించారు. ఆంగ్ల భాషలో తనకు తానుగా మాట్లాడడానికి తప్పనిసరిగా ప్రయత్నించాలని, ఇంగ్లీష్ భాష యొక్క ప్రాముఖ్యతను ఏ రాష్ట్రం వెళ్లిన, ఏ దేశం వెళ్లిన మాతృభాషతో పాటుగా మెరుగుపరుచుకున్నట్లయితే అన్ని విషయాలలో నిష్ణాతుడిగా మారే అవకాశం ఉంటుందని తెలియజేశారు. డీఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ తాము అడాప్ట్ చేసుకున్న విద్యార్థులందరూ తప్పనిసరిగా భాషా నైపుణ్యాన్ని సాధించాలని బెరుకు లేకుండా ఇంగ్లీష్ మాట్లాడడానికి ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పావని, ఇతర ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

# సమస్యల సాధనలో ముందుంటా..

# అందరికి అండగా ఉంటా..

**22 సంవత్సరాలు గా ప్రవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారం కు కృషి**

**కరోన విపత్కర పరిస్థితుల్లో ప్రవేట్ టీచర్స్ కు అండగున్న**

**పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**

**జమ్మికుంట, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి**



నిరుద్యోగుల ఉద్యోగుల పట్టపద్రుల ఉన్న సమస్యల సాధనలో తనను గెలిపిస్తే ముందు ఉంటానని కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ జిల్లాల పట్టపద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. గురువారం జమ్మికుంట పట్టణం లోని కాకతీయ పాఠశాల , లోటస్ పాండ్ పాఠశాల , జి ఎస్ ఆర్, గౌతమి పాఠశాలలో ఆయన పట్టభద్రులతో మాట్లాడారు... ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ....నియోజకవర్గంలోని పట్టభద్రులంతా నవంబర్ 6 తేదీలోగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాలోని పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వంతో పోరాటం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. 22 సంవత్సరాలుగా ట్రాస్మా సంస్థ ఫౌండర్ సభ్యుడిగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు వచ్చిన పరిష్కరించడంలో ముందున్నట్లు ఆయన తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కరోనా సమయంలో నెలకు 25 కిలోల సన్నబియ్యం 2000 రూపాయలు అప్పుడున్న ప్రభుత్వ పెద్దలను ఒప్పించి రాష్ట్రంలోని 1,82,000 మంది ప్రవేటు ఉపాధ్యాయులకు అందించేలా కృషి చేశానని అన్నారు. ఇంతే కాకుండా ప్రభుత్వం వసూలు చేస్తున్న విద్యా సెస్సు ఇప్పటి వరకే కేంద్ర ప్రభుత్వ వద్ద కోట్లాది రూపాయలు వృధాగా ఉందని, ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు 10 లక్షల బీమా కోసం, 10 లక్షల ఆరోగ్య సంరక్షణ కోసం ఆ నిధులను ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయుల తరపున మాట్లాడే గళంగా ఉండడానికి తాను ముందుకు వచ్చానని అన్నారు. నిరుద్యోగులకు కూడా అనేక వాగ్దానాలు చేసిన ప్రభుత్వాలు వాటిని అమలు చేయడంలో మరిచిపోతున్నాయని పట్టభద్రుల ఎమ్మెల్సీగా తనను గెలిపిస్తే ప్రభుత్వం నుండి వాటిని వచ్చేలా ఒత్తిడి తీసుకొని వస్తానని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పైన వారి ఎమ్మెల్సీలు ఉండి పోరాటం చేస్తారని ప్రైవేటు ఉద్యోగుల , నిరుద్యోగుల సమస్యలపై అవగాహన ఉన్న తన లాంటివారు పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే ముందుండి పోరాటం చేస్తానని అన్నారు. తాను పోటీలో ఉన్నది ఉన్న ఆస్తులను కాపాడుకోవడానికి కాదని, నిజాయితీగా తన వాళ్లకు సేవ చేయడానికి ముందుకు వచ్చానని అన్నారు. 22 సంవత్సరాలుగా తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రైవేటు విద్యాసంస్థల సమస్యలపై పోరాటం చేశానని అన్నారు. ఇంతే కాకుండా ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్య లపై పోరాటం చేసిన విషయం అందరికీ విధితమే అని అన్నారు. తాను ఇండిపెండెంట్ గా పోటీలో ఉన్నట్లు తనకు అన్ని విద్యార్థి సంఘాల, రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల, స్వచ్ఛంద సంస్థల మద్దతు ఉందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవడమే కాకుండా తమకు తెలిసిన పట్టభద్రుడు కూడా ఓటర్లుగా నమోదు చేయించాలని అలాగే మీ సమస్యలపై పోరాటం చేసే మీ వెన్నంటి ఉండే యాదగిరి శేఖర్ రావుకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రావు తో పాటు, జమ్మికుంట కాకతీయ విద్యా సంస్థల అధినేత సుధాకర్ రావు, ట్రస్మా నాయకులు సంపత్ రావు, ప్రతాపరెడ్డి, మల్లారెడ్డి, వకులాభరణం వెంకటేశ్వర్లు, కోమల్ రెడ్డి, కృష్ణారెడ్డి, బత్తుల రాజ్ కుమార్, కోటేశ్వర్, మాడిశెట్టి ప్రసాద్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు..

# జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో రక్తదాన శిబిరం

**పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి**

**శాంతిభద్రతల పరిరక్షణ పోలీసుల బాధ్యత.**

**జమ్మికుంట పట్టణ సి ఐ వరగంటి రవి**

**జమ్మికుంట, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి**




పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా గురువారం జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో రక్తదాన శిబిరం జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా సిఐ రవి మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఎంతో మంది పోలీసులు అమరులయ్యారని వారందరికీ పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు... శాంతిభద్రతల కోసం ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా ఎంతో మంది పోలీసులు విధి నిర్వహణలో అసువులు బాసారని వారందరిని స్మరించుకుంటూ ఈ వారోత్సవాలను నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అక్టోబర్ 21 నుండి 31 వరకు 10రోజులు నిర్వహించే వారోత్సవాలలో భాగంగా గురువారం స్పందన బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో పోలీస్ స్టేషన్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.. ఈ రక్తదాన శిబిరంలో పోలీసు సిబ్బందితో సహా పలువురు యువకులు 23 మంది వరకు రక్త దానం చేశారని తెలిపారు. అమరులైన పోలీసు కుటుంబాలను కలిసి వారికి కూడా తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతామని అందులో భాగంగానే గురువారం హుజరాబాద్ ఏసీబీ కార్యాలయంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్ని చేసిన పోలీస్ అమరుల త్యాగాన్ని మనం మర్చిపోలేనిదాని వారికి ఎంత చేసిన తక్కువే అని పోలీసులు విధుల పట్ల అంకితభావంతో పని చేస్తారని తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవ చేసే వాడే నిజమైన పోలీసు అని సిఐ తెలిపారు. మేము ఇచ్చిన పిలుపు మేరకు రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేసిన విలాసాగర్ గ్రామ యువకులకు తనుగుల గ్రామ యువకులకు అందరికీ పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు...



# పోలీసుల అమరుల త్యాగాలు స్ఫూర్తివంతం





## –కోరుట్ల పోలీసు స్టేషన్ ఓపెన్‌హౌస్ కార్యక్రమం

**కోరుట్ల , అక్టోబర్ 24, ప్రజాజ్యోతి**

పోలీస్ అమరవీరుల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున కేరళ హై స్కూల్ విద్యార్థులకు విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం అను అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాలు కోరుట్ల ఎస్ఐ ఎస్.శ్రీ కాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కోరుట్ల పోలీసు స్టేషన్ లో కేరళ హై స్కూల్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా పోలీస్ విధి నిర్వహణలో అమరులైన పోలీసుల యొక్క త్యాగాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు,పోలీసులు నిర్వహించే విధులు, వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన ఎస్ఐ ఎస్.శ్రీ కాంత్ అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్ భౌగోళిక మ్యాప్, వైర్లెస్ సెట్, కేసు డైరీలు తదితర వంటి వాటిపై అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యార్థుల నడవడిక విద్యార్థి దశలో విద్యార్థులు ఏ విధంగా ఉండాలి, చెడు వైపు వెళ్లకుండా బాగా చదువుకొని మంచి మార్గంలో వెళ్లడం వల్ల ఎటువంటి ఫలితాలు ఉంటాయని విద్యార్థులకు తెలియజేశారు. వారం రోజులు పాటు పోలీస్ అమరవీరుల వారోత్సవాలు జిల్లావ్యాప్తంగా జరుగుతున్నాయి అని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్ఐ ఎస్.శ్రీశాంత్,పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ తరలించండి మహాప్రభో....





## దుర్వాసన తో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**జమ్మికుంట, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేదలకు ఇచ్చిన బిసి ల నివేశ స్థలంలో ఉన్న డంపింగ్ యార్డును తరలించాలని, డంపింగ్ యార్డులో పట్టణంలోని వ్యర్థాలను తీసుకువచ్చి వేస్తుండటంతో దుర్వాసన వస్తున్నదని, ఆ వాసనతో ఇక్కడ ఉండే పరిస్థితి లేకుండా పోయిందని డంపింగ్ యార్డ్ సమీప బిసి ప్లాట్ల లబ్ధిదారులు ఆవేదన వ్యక్తంచేశారు...నిరుపేదలకు అండగా ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం జమ్మికుంట లోని నిరుపేదలకు నివేషణ స్థలాలు 2006లో సంవత్సరంలో సర్వే నంబర్ 275, 276, 278 నెంబర్లలో నివేశన స్థలాలు కేటాయించారు. అదే భూమిని తిరిగి మున్సిపల్ శాఖ ప్రస్తుతం డంపింగ్ యార్డ్ కు వాడుతున్నారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు.. ఆరు నెలల నుంచి ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ తమ గోడును వెల్లపుచ్చుకుంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ఇచ్చిన భూమిని మా నోటికాడి కూడును లాక్కొనే ప్రయత్నం చేస్తున్నారని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ తొలగించాలని మున్సిపల్ కమిషనర్ దృష్టి కి తీసుకెళ్లామని, మాకు ప్రభుత్వం కేటాయించింది మేము డంపింగ్ యాడికి వాడుకుంటామని స్పష్టం చేసినట్టు వారు తెలిపారు. నిరుపేద మహిళలమైన మేము అప్పు సప్పు చేసుకొని మా ఇండ్లు నిర్మాణం చేపట్టామని మా ఇండ్ల ముందు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి మమ్ములను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు...నిరుపేదలకు కేటాయించిన స్థలంలో 18 ఏళ్లుగా కనీస మౌలిక వసతులు కల్పించకుండా మేము లక్షలాది రూపాయలు వెచ్చించి ఇల్లు కట్టుకుంటే మా స్థలాన్ని పందుల షెడ్డు కు కేటాయించడం దారుణమైన చర్యగా పేర్కొన్నారు. నిరుపేదలు పందుల కన్నా అధ్వానమా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బీసీ ప్లాట్ల విషయంలో తక్షణ న్యాయం చేయకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితులు నాగిశెట్టి వెంకటేశ్వర్లు, కదారి రాజు,రాజ్ మహ్మద్ ఎర్రోజు సరిత, మెరుగు కృష్ణవేణి, గూడెపు రామ, కమల, రాజ్యలక్ష్మి స్వరూప లతోపాటు సుమారు వందమంది బాధితులు పాల్గొన్నారు...

## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సమావేశంలో పాల్గొన్న కోఆర్డినేటర్లు



**చిగురుమామిడి అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి ):**

హైదరాబాద్ లోని గాంధీభవన్ లో గురువారం జరిగిన సోషల్ మీడియా సమావేశంలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని 7మండలాల సోషల్ మీడియా కో–ఆర్డినేటర్స్ హాజరైనట్టు బోయిని వేణుగోపాల్ చెప్పారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లడంలో సోషల్ మీడియా కన్వీనర్లు సైనికుల్లా పనిచేయాలని తెలిపినట్లు చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను సోషల్ మీడియా కన్వీనర్లు తిప్పి కొట్టాలని,కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ఎమోషన్లు వారు తెలిపినట్లు పేర్కొన్నారు.హైదరాబాద్ కు వెళ్లే దారిలో శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవస్థానానికి వెళ్లి దర్శనం చేసుకుని రవాణా శాఖ,బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ పైన హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలపైన కొమురవెల్లి మల్లన్న స్వామి ఆశీర్వాదాలు ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు బోయిని వేణుగోపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండలం సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ బోయిని వేణుగోపాల్,అక్కన్నపేట సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ పంగ రాకేష్, సైదాపూర్ మండలం సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ అజయ్ కుమార్ గౌడ్ తాళ్లపల్లి, భీమదేవరపల్లి మండల సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ కన్నబోయిన రమేష్, అనుముల నాగరాజ్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

## మాలల మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**హుజురాబాద్, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి**

హుజురాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మాలల మహా పాదయాత్ర కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు రాష్ట్ర నాయకులు మేడి అంజయ్య, వెన్న రాజులు మాట్లాడుతూ, వర్గీకరణ అంశం పై సుప్రీం కోర్టు ధర్మాసనం 6–1 మెజారిటీతో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ రాష్ట్రాల పరిధిలో చేసుకోవచ్చని. ఇచ్చిన గైడ్ లైన్స్ అంబేద్కర్ ఆశయాల పై ఒక గొడ్డలి పెట్టుగా మారిందని అన్నారు. దళితులను రాజ్యాధికారానికి దూరం చేయాలన్న కుట్రతో ఓటు బ్యాంకు రాజకీయాలకు తెరలేపి రాజకీయ పార్టీలను, ప్రభుత్వాలను ఒక వర్గం వారు పనిగట్టుకుని దళిత సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తూ పబ్బం గడుపుకుంటు రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నారని అన్నారు.వర్గీకరణ వల్ల మాలలకు జరుగుతున్న అన్యాయాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ " మాలల మహా పాదయాత్ర " కొనసాగుతుందన్నారు. ఈ పాదయాత్ర ఈ నెల 25 నుంచి భద్రాచలంలో ప్రారంభమై హైదరాబాదులో నవంబర్ 1న బారీ బహిరంగ సభతో ముగుస్తుందని తెలిపారు. ఈ పాదయాత్ర ఒక వెయ్యి కిలోమీటర్లు,16 జిల్లాలు, 36 నియోజకవర్గాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే మొదలగు నాయకుల స్ఫూర్తితో కొనసాగుతుందన్నారు. ఈ పాదయాత్ర హుజురాబాద్ కు నవంబర్ 9న చేరుకుంటుందని, ఈ పాదయాత్రలో మాల, మాల ఉపకులాల ప్రజలు, విద్యార్థులు, మహిళలు ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సీనియర్ నాయకులు సొల్లు బాబు, తోగరు స్వామి, పసుల స్వామి, కోడం నర్సింగం, కర్రె తిరుపతి, జూపాక నరసింహం, బందెల హరీష్, సొల్లు దశరథం, జూపాక శ్రీనివాస్, పిట్ట శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శిక్షణను సద్వినియోగం చేసుకోండి

### ఏ.పి.ఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు



**రామగిరి, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి**

చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.సింగరేణిలో విధులు నిర్వహిస్తూ వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగుల డిపెండెంట్ లకు కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులను ఇటీవల జారీ చేయడం జరిగినది. అందులో 31 మంది అభ్యర్థులకు మరియు సింగరేణి సంస్థ లో విధులు నిర్వహిస్తూ వివిధ కారణాలతో డిస్మిస్ అయి, తిరిగి బదిలీ వర్కర్లుగా నియమితులైన 11 మందికి స్థానిక ఎం.వి.టి.సి.లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది, అట్టి అభ్యర్థులతో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు గురువారం సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం అదృష్టమని, సంస్థ ఇచ్చేటటువంటి శిక్షణను సద్వినియోగం చేసుకొని, ఉద్యోగంలో చేరిన తరువాత క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని అన్నారు. అంతేకాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా విధి నిర్వహణలో ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ భద్రతతో విధులు నిర్వహించాలని, ఎం.వి.టీ.సి శిక్షణ పూర్తయిన వెంటనే ఇచ్చిన గడువులోపు విధులలో చేరాలని అన్నారు. సింగరేణి సంస్థ లో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించడానికి ప్రస్తుతం చాలా అవకాశాలు ఉన్నందున, దీనిని సద్వినియోగం చేసుకొని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసమే కాకుండా వారి కుటుంసభ్యుల కోసం కూడా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. కావున ప్రతి ఉద్యోగి సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటుజీఎం బి.సత్యనారాయణ, ఎం.వి.టి.సి. మేనేజర్ మల్లన్న, డి.ఎస్.ఇ. శ్రీనివాస్, బోధకుడు వీరన్న తదితరులు పాల్గొన్నారు.